


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

గురువారం 3, సెప్టెంబర్ 2024 పేజీలు : 4


# ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే..

4లో..

- ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం
- తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం..
- ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం..
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు..
- జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి..

**ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్):** జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు.ఒఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ శ్రీమతి దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి శ్రీ హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, శ్రీ కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత

మిగతా2 లో..

# పోషణ్ మహా 24ను కట్టుదిట్టంగా అమలు చేయాలి



- రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- పోషక లోపం పిల్లల బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలి
- అంగన్వాడీ టీచర్లకు, సహాయకులకు ప్రత్యేక మెడకల్ క్యాంపు నిర్వహణ
- శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

2లో

## గంజాయి మత్తు పదార్థాల కేసులో

# ముగ్గురు అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- పరారీలో ప్రధాన నిందితుడు మల్దొడ్డి శ్రీనివాస్ గౌడ్
- చాకచక్యంగా కేసును చేదించిన ఎస్ఐ సిఐలను అభినందించిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు

3లో



# మొదలైన మరమ్మతులు..

- చొప్పదండి నుండి రుక్మాపూర్ వరకు రోడ్డు పై వున్న గుంతలను శాశ్వత మరమ్మత్తు
- రెండేళ్ల నుంచి పత్రికల్లో ఈ గుంతల గూర్చి వస్తున్న వరుస కథనాలు

2లో..



## గాంధీకి నివాళులర్పించిన కలెక్టర్



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సత్యం, అహింస మార్గాలతో మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. మనలో ఉన్న అసహనాన్ని, అశాంతిని పారద్రోలేందుకు మహాత్మాగాంధీ బోధనలు ఎంతగానో దోహద పడతాయని, గాంధీ మార్గదర్శకాలను మనమంతా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వేకు బృందాలను ఏర్పాటు చేయాలి

**జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ /అక్షరం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు సర్వేకై తక్షణమే బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ అన్నారు. బుధవారం జిల్లా లో డిజిటల్ కార్డు సర్వే అమలుపై జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, విద్యా చందన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ ఆఫీసర్లను మరియు బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి

మిగతా2 లో..

# పోషణ్ మహా 24ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -02 అక్షరం న్యూస్:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంథనిలోనే శివ కిరణ్ గార్డెన్స్ లో శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి డి. శ్రీధర్ బాబు పాల్గొన్నారు. పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా శివ కిరణ్లో గార్డెన్ లో ఏర్పాటు చేసిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం, మొదలగు కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, 'పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయసు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన పిల్లలు తయారవుతారని అన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలోని అర్బన్ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలకు సేవలు అందిస్తున్న అంగన్వాడి టీచర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో అంగన్వాడి టీచర్లు సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. కరోనా సమయంలో దేశమంతా లాక్ డౌన్ నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో కరోనా మహమ్మారి , దీని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారని తెలిపారు. రాబోయే రోజులలో అంగన్వాడీ టీచర్లకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఐసిడిఎస్ లో జిల్లాలో ఎక్కడైనా అంగన్వాడీ టీచర్లు సహాయకుల పోస్టులు ఖాళీ ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంగన్వాడి భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం నాణ్యతలో ఎక్కడా లోపం జరగవద్దని, అందరికీ పౌష్టికాహారం సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లకు, సహాయకుల ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను కోరారు. పౌష్టికాహారం ప్రాముఖ్యత పై సదస్సుల నిర్వహణ, ఎటువంటి ఆహారంలో ఏ పోషకాలు ఉంటాయి, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, అంగన్ వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు.ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విలోచవరం అంగన్వాడీ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవ పోస్టర్ ను విడుదలచేసారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ , జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఆర్టీసీలో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే..

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.

**తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన**

ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

**"తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు. అనంతరం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.

**ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం**

ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని

ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు శ్రీ భట్టి పేర్కొన్నారు.

# మొదలైన మరమ్మతులు

**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 02 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి నుంచి కరీంనగర్ వెళ్లే రోడ్డు మార్గం లోని గుమ్లాపూర్ చౌరస్తా వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు పై వున్న గుంతలను పూడ్చేందుకు మరమ్మత్తు పనులను మొదలు పెట్టారు. అయితే నెల రోజుల క్రితం అక్షరం పత్రికలో వచ్చిన పెద్ద నాయకులు వస్తేనే గుంతలు పూడ్చుతారా, అది కూడా ముచ్చటగా మూడు గుంతల్లో కంకర నింపుతారా అనే కథనం బాగా ప్రాచుర్యం లోకి వచ్చింది. అయితే ఈ గుంతలు కేవలం చొప్పదండి నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి లో కేవలం గుమ్లాపూర్ చౌరస్తా వద్దనే కాకుండా సిద్దార్థ పాఠశాల వచ్చే ముందు,అలాగే కొలిమికుంట గ్రామం లో బస్ స్థాప్ వద్ద అయితే ఏకంగా పెద్ద గుంతనే ఏర్పడింది. రోడ్డు వంకర గా తెగి రోడ్డు పై వెళ్లే వారికి ప్రమాదకరంగా తయారు అయింది. అలాగే రుక్మాపూర్ వచ్చే ముందు కూడా ప్రధాన రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదకరం గా వున్నది. చొప్పదండి నుండి రుక్మాపూర్







వెళ్లేప్పుడు రుక్మాపూర్ వచ్చే ముందు ఎడమ వైపున రోడ్డు ఎత్తు గడ్డ లాగా ఏర్పడి రోడ్డు పై వెళ్లే ప్రయాణికులకు ఈ ఎత్తు గడ్డ ఆకస్మాత్తుగ కనబడక పోయే సరికి వాహనదారులు ప్రమాదం లకి గురి కావాల్సి వస్తుంది. అలాగే గత రెండు సంవత్సరాలనుండి రోడ్డుపై ఉంటున్న గుంతలు వలన ఎందరో ప్రమాదం లకు గురి అయినారు. కొందరు అయితే చనిపోవడం కూడా జరిగింది. అలాగే ఈరోడ్డు పై ద్విచక్ర వాహనం లు వెళ్లడం వలన రోడ్డు గుంతల మయం కావటం వలన వాహనాలు కూడా చెడి పోతున్నాయి. అలాగే వాహనదారులకి నడుము నొప్పి కూడా మెదలు అవుతుంది. అలాగే రెండు సంవత్సరాలనుండి పత్రికల్లో ఈ గుంతల గూర్చి వరుస కథనాలు కూడా వస్తున్నాయి. కేవలం గుమ్లాపూర్ చౌరస్తా వద్దనే కాకుండా చోప్పదండీ లోని సిద్దార్థ పాఠశాల వచ్చే ముందు అలాగే కొలిమికుంట లోని బస్ స్థాప్ వద్ద, అలాగే రుక్మాపూర్ వచ్చే ముందు వున్న గుంతలని, ఎత్తయిన గడ్డలని కూడా శాశ్వత మరమ్మత్తు చేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నార

## గంజాయి మత్తు పదార్థాల కేసులో ముగ్గురు అరెస్ట్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్షరం న్యూస్:** గంజాయి మత్తు పదార్థాల కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు బుధవారం డిఎ స్పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన పూర్తి వివరాల ను వెల్లడించారు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని తిమ్మాపూర్ గ్రామానికి చెందినఈశ్వ ర్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి ఆల్ఫా జోలం సిహెచ్ తదితర మత్తు పదార్థాలు ఉన్నట్లు పోలీసులకు అందిన పక్క సమా చారం మేరకు పోలీసులు అతని ఇంటికి వెళ్లి ఇంట్లో సోదాలు నిర్వహించగా అతని వద్ద ఐదు గ్రాముల అల్ఫాజోలంతో పాటు ఇంట్లోని ఓ గూటిలో కవర్లో ఉన్న గంజాయి సిహెచ్ పదార్థాలు కూడా లభించాయని తెలిపారు ఈ విషయమై పోలీసులు అతని విచారించగా వరుసకు తనకు మేనమామ అయ్యే నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన నారా గౌడ్ అనే వ్యక్తి నుండి తనకు అల్ఫాజోలం అం దినట్లు పోలీసులకు ఒప్పుకున్నాడని తెలి పారు పోలీసులు అనుమానంతో జానకం పల్లి గ్రామానికి వెళ్లి నారాగౌడ్ ఇంట్లో సోదా లు నిర్వహించగా అతని వద్ద కూడా ఐదు గ్రాముల అల్ఫాజోలం లభించింది ఇతను ఈశ్వర్ గౌడ్ కు తరచూ అల్ఫాజోలం సర ఫరాచేస్తుంటాడు ఈశ్వర్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో అల్ఫాజూలం తో పాటు దొరికిన గం జాయి సిహెచ్ మాత్రం తనది కాదని అత ను పోలీసులకు వేడుకున్నాడు ఐదు గ్రా ముల అల్ఫాజోలం మాత్రమే తనదని గం జాయి సిహెచ్ లకు మాత్రం తనకు ఎలాం టి సంబంధం లేదని అదేగ్రామానికి చెందిన మల్దొడ్డి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తిపై అను మానం వ్యక్తం చేశాడు అతనితో తనకు డి సెంబర్ నెలలో గొడవ జరిగిందని దానిని మనసులో పెట్టుకొని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తనను కేసులో ఇరికించడానికి ప్ర యత్నించాడని అనుమానం వ్యక్తంచేశాడు ఇందులో భాగంగానే గత నెల 27వ తేదీ అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ లో పనిచేసే లక్ష్మణ్ అనే వ్యక్తి తన ఇంటి పరిసరాలలో అనుమానాస్పదంగా తిరగ డం చూశానని పోలీసులకు తెలిపాడు పో లీసులు లక్ష్మణ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా ఈశ్వర్ గౌడ్ ఇంట్లో గంజాయి సిహెచ్ ను తానే పెట్టినట్లు ఒప్పు కున్నాడు ఇందుకుగాను మల్దొడ్డి శ్రీనివాస్ గౌడ్ తనకు 15వేల రూపాయలను అందజే సినట్లు దీనితోపాటు గ్రామపంచాయతీలో తాను చేసే ఉద్యోగాన్ని పర్మినెంట్ చేస్తానని ఆశ చూపినట్లు వెల్లడించాడు పూర్తి విచార ణ అనంతరం పోలీసులు తిమ్మాపూర్ గ్రా మానికి చెందిన ఈశ్వర్ గౌడ్ లక్ష్మణ్ తోపా టు జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన నా రాగౌడ్ లను అరెస్టు చేశారు బుధవారం మీడియా ముందుకు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు నిందితుల వద్ద 290 గ్రా ముల అల్ఫాజొలం 140 గ్రాముల సిహెచ్ 55 గ్రాముల గంజాయితో పాటు పదివేల నగదుతో పాటు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని పరారీలో ఉన్న ప్రధాన నిందితు డు శ్రీనివాస్ గౌడ్ కోసం ప్రత్యేక టీం ను ఏ ర్పాటుచేసి గాలిస్తున్నట్లు తెలిపారు ఈ కే సునుచాకచక్యంగా చేదించిన స్థానిక సర్కి ల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ఎస్ఐ బొజ్జ మహేష్ లను అభినందించడంతో పాటు వారికి నగదు బహుమతిని కూడా అందిం చనున్నట్లు తెలిపారు

## -- సర్వేకు బృందాలను ఏర్పాటు చేయాలి .


(మొదటి పేజీ తరువాయి)

నోడల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, కుటుంబ సర్వే కు కావలసిన బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కుటుంబ గుర్తింపు కోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కుటుంబంలో ఎంత మంది ఉన్నారు వారి మధ్య ఉన్న సంబంధం నమోదు చేయాలని తెలిపారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు ఉంటుందనిఅన్నారు. కుటుంబంలోని ఎక్కువ వయసు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని తెలిపారు. దానితోపాటు ఇతర కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందన్నారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలో వచ్చిన వారు మరియు జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన మరియు వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తీసివేయాలి అని అన్నారు. దీనిలో భాగంగా కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో తీయాలి అని తెలిపారు.సర్వే బృందాలుతమ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా రోజుకు ఎన్ని కుటుంబాల సర్వే పూర్తి చేయాలో ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తి చేయాలని అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.

నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లు -: కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్డీవో దామోదర్, పినపాక ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్. అశ్వరావుపేట - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, ఇల్లందు - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య అనంతరం జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో కే.చంద్రశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కాశయ్య, సుమ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పౌరసరఫరాల శాఖ అధికారులు రుక్మిణి, త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ విశిష్టతను కోల్పోతున్న దమ్మపేట మండలం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 2 / అక్షరం న్యూస్:** భారతదేశ వ్యాప్తంగా తెలుగు ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించే దసరా బతుకమ్మ వేడుకలు నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని దమ్మపేట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం బతుకమ్మ వేడుకలకు ప్రజలు ఉత్సాహం చూపకపోవడం పట్ల స్థానిక వేద పండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత కామవరపు విజయ మారుతి శర్మ అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ బతుకమ్మ సంబరాలకు ప్రభుత్వం కూడా సహకరించేదని నేటి సంవత్సరం ఎటువంటి సహకారం లేకపోవడం వల్లే భక్తులు కానీ, ప్రజలు కానీ ఉత్సాహం చూపట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు దసరా ఉత్సవాలు అంటే జిల్లాలోనే అత్యంత వైభవంగా జరిగేది దమ్మపేట మండలంలో అని అటువంటిది రాను రాను దసరా ఉత్సవాలు అంటే నేటి తరానికి పుస్తకాల్లో చదివే దుస్థితి ఏర్పడుతుందని, కనీసం బతుకమ్మ నిమజ్జన ఘాట్లు కూడా ఏర్పాట్లు చేయలేదని ఆయన అన్నారు.

## టి యు డబ్ల్యూ జె ఐ జెయూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఫారం విడుదల...



**మెదక్,బ్యూరో, సంగారెడ్డి, 02అక్టోబర్,( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా ఐబి లో టి యు డబ్ల్యూ జే ఐ జేయు సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు ఫారం విడుదల చేసిన సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు ల అధ్యక్షులు యాదగిరి స్టేట్ హౌస్ సైట్స్ కమిటీ సభ్యులు అన్వర్ హుస్సేన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం దరఖాస్తు ఫారాలు 15 అక్టోబర్ 2024 లోపు అన్ని మండలాల జర్నలిస్టులు యూనియన్ జిల్లా ఆఫీసులో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జర్నలిస్ట్ ల ఉపాధ్యక్షులు సిద్ధిక్ ఎలక్ట్రానిక్ మీడియా శీను ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరిఫ్ జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి బతుకమ్మ వేడుకలు



**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 02 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లోని గ్రంధాలయం వీధిలో బతుకమ్మ వేడుకలో భాగంగా బుధవారం రోజున తొలి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ తొలి బతుకమ్మనే ఎంగిలి బతుకమ్మ అని కూడా అంటారు. ఎంగిలి బతుకమ్మ వేడుకలో గ్రంధాలయం వీది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో తొలి రోజు అయిన తొలి బతుకమ్మ నే ఎంగిలి బతుకమ్మ అని కూడా అంటారు. ఈయొక్క ఎంగిలి బతుకమ్మ లో పసుపు, కుంకుమ తో గౌరమ్మ ను చేసి పూజిస్తారు. బతుకమ్మ లో వివిధ రకాల పూలని వాడుతారు. బంతి, చామంతి, , గుమ్మడి పూలు,తంగేడు, గునుగు పూవు లతో బతుకమ్మ ని చేస్తారు. ఈయొక్క బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులలో భాగంగా చివరి రోజు అయిన తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ను పెద్ద ఎత్తున జరుపుకుంటారు.

# యువత మహాత్మ గాంధీ అడుగు జాడలలో నడవాలి

**- తహసీల్దార్ ముజిబ్**



**మద్నూర్ /అక్టోబర్ 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గాంధీ చౌక్, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 02 ప్రత్యకంగా భారత దేశమంతట గాంధీ జయంతి నిర్వహించడం జరుగుతుంది. గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహిస్తారు. స్థానిక తహసీల్దార్ ముజిబ్ మాట్లాడుతూ యువత మహాత్మ గాంధీ అడుగు జాడలలో నడవాలని అయన సూచించిన మార్గాలను అనుసరించి ఆదర్శంగా ఏర్పడాలని కోరారు. మహాత్మ గాంధీజీ శాంతి, అహింసా, దర్మం, న్యాయం అనే సిద్ధాంతాలను అనుసరించి శాంతియుత మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం, అందరి సమిష్టితో దేశాన్ని స్వతంత్ర కల్పించడం జరిగిందని తెలిపారు. యువకులు మంచి మార్గం వైపు నడవాలని, చెడు అలవాట్లను పూర్తి స్థాయిగా స్వస్తి పలికి మంచి లక్షణాలు కల్పించుకోవాలని కోరారు. మంచిగా చదివి భవిష్యత్తు ఉజ్వలంగా, ప్రకాశవంతంగా ఏర్పడే విధంగా తల్లిదండ్రులు యొక్క సూచనలు వారు చెప్పే మార్గాలను అనుసరించి జీవితంలో పేరు ప్రకృత సాధించాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముజిబ్, సిబ్బంది, గాంధీ చౌక్ లో ఎంపీడీఓ రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, బండి హన్మాండ్లు, కర్ల సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు, రామ్ పటేల్, వాటానాల్వార్ రమేష్, హన్మంత్ యాదవ్, గడ్డం లక్ష్మణ్, తైదల్వార్ రాజు , కుషాల్ రచ్చ, సంతోష్ మేస్త్రి, సచిన్, అమూల్, బాలు, విట్టల్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# వాడవాడలా ఘనంగా గాంధీజయంతి వేడుకలు

**జాతిపిత చిత్రపటాలు విగ్రహాల వద్ద ఘన నివాళి**
**పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 2/అక్షరంన్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారుఈసంద ర్భంగా ఆయన విగ్రహాలుచిత్రపటాలకుపూ లమాలలువేసి ఘనంగా నివాళులర్పించా రు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితమ హాత్మా గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా వా రు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతం త్ర్యం సాధించటంలో మహాత్మాగాంధీ ఎం తో కృషిచేశారని శాంతి ద్వారా కూడా స్వా తంత్రాన్ని సాదించవచ్చని ఆయన నిరూపిం చారని దేశానికిఆయన చేసిన సేవలుమరు వలేనివని అన్నారుఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయి బాబా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుము ల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి మాజీ జడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్నలక్ష్మణ్ పట్టణ అధ్యక్షు డు వినోద్ మాజీ జడ్పీటీసీ సామెల్ మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం సొసైటీ వైస్ చైర్మ న్ ప్రశాంత్ గౌడ్ మహమ్మద్ అజహర్ ఖాద్రి మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీక్ సంతోష్ నా యక్ నిజ్జనమహేందర్ ప్రేమ్ గోవింద్ సం జీవ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శేఖావత్ అలీ స య్యద్ గఫార్ బిట్ల సురేందర్ చింతల శం కర్ చుక్క ప్రసాద్ మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ ముజీబొద్దిన్ గాదె తిరుపతి పోచ య్య సాయిలు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటిరోజు ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 02(అక్షరం న్యూస్) :** ముందు తొమ్మిది రోజులు మహిళలంతా కలిసి పుట్టమన్ను తీసుకొచ్చి బొడ్డెమ్మను తయారుచేసి ఎంతో అందంగా రకరకాల ముగ్గులతో అలంకరించి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పువ్వులతో తొమ్మిది రోజులు మహిళలంతా ఆప్యాయతతో ఆనందంతో ఆడి 9వ రోజు బొడ్డెమ్మను నిమజ్జనం చేసిన తర్వాత మొదలైన ఎంగిలిపూల బతుకమ్మ మహిళలంతా ఎంతో ఆనందంతో ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి ఒక కాడ ఆడి పాడారు ఎంతో ఆనందంతో ప్రత్యేకమైన పాటలతో పాడి పరవశమ పరమశివుడు పాటలు అక్కచెల్లెళ్ల పాటలు అన్నదమ్ముల పాటలు పాడి పంటలపై అనేక జానపద రూపంలో పాటలు పాడుతూ ఆనందంగా గంతులు వేశారు తొమ్మిది రోజులు ఘనంగా 10వ రోజు సద్దుల బతుకమ్మతో మూవీ అని ఉంది ప్రతిరోజు తీరక్క పూలతో తీరక సత్తుతో ఎంగిలిపూల బతుకమ్మతో ఆనందంగా ఆడుకునే బతుకమ్మకు ఎంతో విశేషం ఉంది బతుకమ్మలు మహిళలంతా ఎంతో ఆనందంగా జరుపుకునే ప్రాంతమంతా గ్రామ పెద్దలు అధికారులు చదనుచేసి రకరకాల పూలతో అలంకరించి రకరకాల సిరీస్ లైట్లు అలంకరణలో ఆనందంగా జరుపుకుంటున్నారు

తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఈ యేడు వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వీయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు.

ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేర్చారు . ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు









**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 02/ అక్షరం న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చొరవ చూపిన ప్రతి ఒక్కరికీ మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్ కార్యాలయంలో కస్తూరి నరేందర్ అధ్యక్షతన జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శానిటేషన్ విభాగంలో ఉత్తమంగా పనిచేసిన కార్మికులను ఈ మేరకు సన్మానించారు. ఈ సందర్భంగా బట్టల పంపిణీ నిర్వహించారు. అనంతరం గాయత్రి టెక్నో స్కూల్ విద్యార్థులు భరతనాట్యం నృత్య ప్రదర్శన చేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 లో వన మహోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ శ్రీధర్, డిప్యూటీ ఈఈ శివ సాయి, ఏఈఈ సంజయ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద బి.ఏడ్ కాలేజీలో ఫ్రెషర్ పార్టీ నిర్వహణ






**మద్నూర్ /కామారెడ్డి మద్నూర్ న్యూస్:** జుక్కల్ నియోజక వర్గంలోని బిచ్కుంద కేంద్రంలోని బండాయప్ప సద్గురు మహారాజ్ బి. ఏడ్. కళాశాలలో ఫ్రెషర్, ఫెర్వెల్ పార్టీ నిర్వహించడం జరిగిందని కాలేజీ కరస్పండెంట్ నీతూ శ్రీ సంతోష్ అప్ప తెలిపారు. బుధవారం రోజున కాలేజీ ఆవరణలో ఈ కార్యక్రమం లెక్చరర్ల బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు సాంస్కృతిక, సాంప్రదాయ, భక్తి పాఠాలు, ఉపన్యాసాలు అందించడం జరిగింది. కాలేజీ కరస్పండెంట్ నీతూ సంతోష్ పటేల్ మాట్లాడుతూ బిచ్కుంద కేంద్రంలోని బి. ఏడ్. కాలేజీలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతూన్న విద్యార్థులు, విద్యార్థిన్నిలకు పలు సందేశాలు, సలహాలు అందించారు. జీవితంలో మంచి ఉపాధి ఉపాధ్యాయ వృత్తి, ఉపాధ్యాయ వృత్తి మూలంగా విద్యార్థులను పుస్తక జ్ఞానం తో వారికి ఉజ్వల భవిష్యత్తు తో పాటు మంచి మార్గాన్నే, పుస్తక జ్ఞానాన్ని ఉపాద్యాయుడు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా సమాజం లో మంచి పేరు ప్రతిష్టత సాధించడం జరుగుతుందని తెలిపారు. భయం లేకుండా నిర్భయంగా పట్టుదల, ఇష్టం తో చదువుతేయ్ ఉపాధ్యాయ వృత్తి సులభంగా సాధించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకొని ఉత్తీరనులైన వారు ప్రభుత్వ ఉద్యోగం పై దృష్టి పెట్టి శ్రమించడం మూలంగా విజయం తనంతట రావడం జరుగుతుందని తెలిపారు. కాలేజీ లో శిక్షణ పొందుతూన్న ట్రైనింగ్ విద్యార్థులకు అనుభవైనా లెక్చరర్ల ద్వారా విద్య బోధన అందించి విద్యార్థులకు ఉపాధ్యాయుల గా తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ కాలేజీలో శిక్షణ పూర్తి చేసుకున్న ఛాత్రోపాధ్యాయులందరికి డియస్సిలో ఉద్యోగాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విషయాన్నీ ఛాత్రోపాధ్యాయులకు తెలియ జేయడం జరిగింది. మీరు కూడా మంచిగా చదివి డియస్సి లో మంచి మార్కులు సాధించి కాలేజీ, తల్లిదండ్రుల యొక్క పేరు ప్రాక్యతాను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఛాత్రోపాధ్యాయులు లెక్చరర్ల బృందం శివ కుమార్ పుండ్లిక్, అజయ్ సభ్యులకు శాలువా, పుష్ప గుచ్చం అందించి వారి యొక్క ఆశీర్వాదలను పొందటం జరిగింది.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 02/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ శ్రీ కుసుమ హరినాథ్ బాబా మందిరం ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయి మాలిక్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెండ్యాల సాయిమాలిక్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడువాలని సూచించారు.

## మహాత్మాగాంధీకి నివాళులర్పించిన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 02/ అక్షరం న్యూస్ :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మణికొండ ఆర్‌కే సర్కిల్ దగ్గర కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన ఘనత గాంధీకే దక్కుతుందన్నారు. అహింస మార్గాలలో ఎన్నో పోరాటాలు జరిపి దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపి స్వాతంత్రం సాధించిన మహానీయుడు మహాత్మా గాంధీజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, బషీర్, శ్రావణ్, ఏర్పుల కుమార్, శివగంగ, తదితరులు పాల్గొన్నారు.

## జై భవానీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 02/ అక్షరం న్యూస్ : మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో జై భవాని యూత్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్తా గణేష్ మాట్లాడుతూ ప్రపంచానికి అహింస మార్గాన్ని చూపిన గొప్ప మహనీయుడని, ఆయన చూపిన సత్య మార్గంలో నడిచి, ఆ మహాత్ముడి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావాలన్నారు.

శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లి యాదమ్మ, మక్తా గణేష్ సింగ్, మహేష్, బద్రి, శ్రీకాంత్, మధు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.